

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

17 మే 2025 | పేజీలు : 08 | శనివారం

## కాకాణికి ఉచ్చు బిగిస్తున్న
# పోలీసులు

క్వార్ట్జ్ కేసులో కొత్తగా మరో 11 మందికి నోటీసులు






**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**

రుస్తుం క్వార్ట్జ్ కేసులో పోలీసులు మరో 11 మందికి నోటీసులు అందించారు. వాకాటి శ్రీనివాసులురెడ్డి, దువ్వూరు సుప్రజ, ప్రభాకర్‌రెడ్డి, ఎం.గోపాలకృష్ణారెడ్డి, బత్తుల సురేష్ కుమార్‌రెడ్డి, ఎం.వెంకటశేషయ్య, బిరదవోలు మహీంద్ర, పెంచల రెడ్డి, శేఖర్, సుమంత్ రెడ్డి, రమేష్ రెడ్డిలకు నోటీసులు జారీ చేశారు. అయితే నోటీసులు అందించడానికి పోలీసులు వెళ్లిన సమయంలో కొందరి ఇళ్లలో ఎవరూ లేకపోవడంతో ఇంటి తలుపులకు నోటీసులు అంతికించి వచ్చారు. నోటీసులు అందుకున్న వారు కూడా విచారణకు హాజరు కాకపోవడంతో వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకునేందుకు పోలీసులు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో కాకాణి ప్రధాన అనుచరుడు మందల వెంకటశేషయ్య శుక్రవారం పోలీసుల విచారణకు హాజరు కావాల్సి ఉంది. క్వార్ట్జ్ కేసులో ముద్దాయిగా ఉన్న కాకాణి గోవర్ధన్ రెడ్డి కోసం జిల్లా పోలీసులు పలు రాష్ట్రాలలో గాలింపు చర్యలు చేపడుతున్నారు. నెల్లూరు రూరల్ డీఎస్పీ ఘట్టమనేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పలు బృందాలు తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో గాలిస్తున్నాయి. బెంగళూరు, హైదరాబాదుకు ప్రత్యేక బృందాలు వెళ్ళాయి. శ్రీలంకకు వెళ్లనున్న మరో బృందం, రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు హైదరాబాద్, బెంగ ళూరు ప్రాంతాల్లో గాలింపు చర్యలు చేపడుతు న్నారు. అయినా కాకాణి జాడ తెలియలేదు. ఈ క్రమంలో శ్రీలంకలో కాకాణి ఉన్నాడన్న సమా చారం రావడంతో అక్కడకు ఓ ప్రత్యేక బృందం వెళ్లనున్నట్లు తెలిసింది. మరోవైపు కాకాణి బెయిల్ కోసం విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికే కోర్టులో ఎదురుదెబ్బ తగలడంతో ఆయన సుప్రీం కోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ను బెయిల్ కోసం వేశారు. ఇక ఈ కేసులో ఏ-7, ఏ-8గా ఉన్న వారు బెయిల్ కోసం కోర్టును ఆశ్రయించగా.. ఈ నెల 19వ తేదీకి వాయిదా వేశారు. ఏ-6 బెయిల్ పిటీషన్‌పై ఎస్సీ, ఎస్టీ కోర్టు వచ్చేవారం విచారణ అంటూ తీర్పు ఇచ్చింది. నెల్లూరు జిల్లా పొదలకూరు మండలంలోని రుస్తుం మైన్స్‌లో అక్రమంగా క్వార్ట్జ్ ఖనిజం కొల్లగొట్టిన కేసులో పోలీసులు దూకుడు పెంచారు. ఈ కేసులో మాజీ మంత్రి, వైసీపీ జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్ రెడ్డి ఏ-4గా చేర్చిన పోలీసులు.. నెలల తరబడి గాలిస్తున్నప్పటికీ,

-మిగతా 2లో

## చైన్ స్నాచింగ్
# కలకలం

**వడ్డిపాలెంలో గుర్తు తెలియని వ్యక్తి బైకుపై వచ్చి బంగారు గొలుసు లాక్కొని పరారీ**



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :**

వెంకటాచలం మండల పరిధిలోని వడ్డిపాలెం గ్రామంలో శుక్రవారం ఉదయం చైన్ స్నాచింగ్ ఘటన కలకలం రేపింది. గ్రామానికి చెందిన ఉప్పు రత్నమ్మ (భర్త చెంచయ్య) ఉదయం 9 గంటల సమయంలో ఇంటి ముందు పనులు చేస్తుండగా, బైకుపై వచ్చిన గుర్తు తెలియని వ్యక్తి ఆమెతో మాటలు కలిపాడు. అనూహ్యంగా ఆ వ్యక్తి ఆమె మెడలో ఉన్న బంగారు గొలుసును లాక్కొని బైక్‌పై అక్కడి నుంచి పరారయ్యాడు. ఈ ఘటనతో భయభ్రాంతులకు గురైన రత్నమ్మ వెంటనే వెంకటాచలం పోలీస్‌స్టేషన్‌కి వెళ్లి ఫిర్యాదు చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించారు. నిందితుడిని గుర్తించేందుకు పరిసర ప్రాంతాల్లోని సీసీ టీవీ ఫుటేజ్‌ను పరిశీలిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులను చూస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## ఓటరు నమోదు నిరంతర ప్రక్రియను
# సద్వినియోగం చేసుకోండి

**ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి వైఓ నందన్**



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :**

ఎన్నికల సంఘం సూచనల మేరకు నగర నియోజకవర్గం 117 పరిధిలో ఓటర్ నమోదు నిరంతర ప్రక్రియను సద్వినియోగం చేసుకోవాలని నియోజకవర్గం ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి వైఓ నందన్ తెలిపారు. కార్పొరేషన్ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఆర్ఓ మాట్లాడుతూ..

- మిగతా 2లో

## పేదల పాలిట వర ప్రసాదిని
# 'అన్నా' క్యాంటీన్



**వింజమూరు, మేజర్‌న్యూస్ :**

కార్మికులకు పరిసర గ్రామాల నుండి వచ్చే ప్రజలకు అన్నా క్యాంటీన్ వరప్రసాదిని లాంటిదని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తెలిపారు. శుక్రవారం వింజమూరులోని తహసిల్దార్ కార్యాలయం వద్ద అన్నా క్యాంటీన్ నూతన భవన నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమం జరిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రంలో

మిగతా 2లో

## అక్రమ మైనింగ్, ఇసుక తవ్వకాలపై..
# కలెక్టర్‌కు ఫిర్యాదు



2లో

జిల్లాలో జరుగుతున్న అక్రమ మైనింగ్, ఇసుక తవ్వకాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, వైసీపీ వెంకటగిరి ఇంచార్జ్ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ జిల్లా కలెక్టర్ ఆనంద్‌కు ఫిర్యాదు చేశారు.

– నెల్లూరు, మేజర్‌న్యూస్ :

### అక్రమ మైనింగ్, ఇసుక తవ్వకాలపై..

# కలెక్టర్‌కు వైసీపీ నాయకులు ఫిర్యాదు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** జిల్లాలో జరుగుతున్న అక్రమ మైనింగ్, ఇసుక తవ్వకాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, వైసీపీ వెంకటగిరి ఇంచార్జ్ నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి, ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ జిల్లా కలెక్టర్ ఆనంద్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సైదాపురంలో అక్రమ మైనింగ్, ఇసుక తవ్వకాలు, అలాగే నెల్లూరు సిటీ పరిధిలో నిబంధనలను విరుద్ధంగా యదేచ్ఛగా కొనసాగుతుందన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరారు. సైదాపురంలో అక్రమ మైనింగ్, కలువాయిలో పక్క రాష్ట్రాలకు అక్రమంగా ఇసుకను తరలించడంపై జిల్లా కలెక్టర్‌కు ఆధారాలతో సహా ఫిర్యాదు చేశామన్నారు. చట్టానికి ఎవరూ అతీతులు కాదని, బినామీ పేర్లతో అవినీతి పనులు చేస్తే ఎప్పటికైనా వారికి శిక్ష తప్పదని హెచ్చరించారు. ఇలాంటి అక్రమాలకు పాల్పడుతున్న వారు ఎంత పెద్ద వారైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. ఈ అక్రమాలపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశామని, వారు ఖచ్చితంగా చర్యలు తీసుకొని విచారణ జరిపిస్తామని మాట ఇచ్చారని తెలిపారు. రాబోయే రోజుల్లో ఇలాంటి అక్రమాలే మళ్లీ చోటు చేసుకుంటే కేంద్ర ప్రభుత్వ అధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇసుక, క్వార్జ్, శిలికా, మైనింగ్‌ను టిడిపి నేతలు యదేచ్ఛగా దోచుకోవడమే పరమావధిగా మారిందన్నారు. వెంకట నియోజకవర్గం, నెల్లూరు సిటీ నియోజకవర్గ పరిధిలో జరుగుతున్న అక్రమాల గురించి జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా నెల్లూరు సిటీ పరిధిలోని ఇసుక రీచ్‌ల నుంచి అర్ధరాత్రి పూట అక్రమంగా టన్నులు కొద్దీ ఇసుకను టిప్పర్ల ద్వారా ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నారన్నారు. వీటిని నియంత్రించేందుకు ఎవరు ప్రయత్నించినా.. రౌడీలను, గుండాలను, గంజాయి బ్యాచ్‌ను ఇసుక రీచుల్లో మోహరించి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఇలా తెలుగుదేశం పార్టీ విచ్చలవిడిగా అసాంఘిక శక్తులను పెంచి పోషించి నెల్లూరులో జరుగుతున్న హత్యలు, అత్యాచారాలకు కారణమవుతుందన్నారు. నెల్లూరులో గడిచిన రెండు నెలల్లోనే 20కి పైగా మర్డర్లు జరిగాయంటే.. వీరు పెంచి పోషిస్తున్న అసాంఘిక శక్తులే దీనికి కారణం అన్నారు. క్షణికావేశంలో హత్యలు చేసే స్థాయికి యువత వచ్చారంటే, దీనికి మద్యం మత్తు, గంజాయే కారణమన్నారు. ప్రశాంతతకు మారుపేరైన నెల్లూరు జిల్లా నుంచి కిరాయి హంతకులు నెల్లూరులో దొరికే పరిస్థితి తలెత్తడానికి రౌడీల్ని, గుండాలను పెంచి పోషిస్తున్న నేతలే కారణం అన్నారు. ఇలా విపరీతంగా హత్యలకు పాల్పడుతున్న వారికి.. నేతలే అండగా నిలుస్తుంటే.. ప్రజల భద్రత ప్రశ్నార్థకంగా మారిందన్నారు. మహిళలు అర్ధరాత్రి నిర్భయంగా రోడ్లపై తిరిగిన నాడే దేశానికి నిజమైన స్వాతంత్రం.. కానీ ఈరోజు పట్టపగలే మన బిడ్డలు రోడ్లపై తిరగాలంటే భయపడాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. అసాంఘిక శక్తుల ఆట కట్టించేలా చర్యలు చేపట్టాల్సిన పోలీస్ వ్యవస్థ చూస్తూ మౌనంగా ఉండిపోతుందన్నారు. ప్రతిపక్ష నాయకుల ఇల్లు, వారి ఆస్తులు ధ్వంసం చేయడంలో చూపించే ఆసక్తి.. అధికారులు ప్రజలకు సేవ చేయడంలో చూపించడం లేదన్నారు. కలెక్టర్‌కి ఇచ్చిన ఫిర్యాదుల్లో ఇసుక రీచ్‌ల్లో జేసీబీలు పెట్టి పెద్ద పెద్ద గుంతలు తవ్వి ఎన్విరాన్మెంటల్ పొల్యూషన్‌కి కారణమవుతున్నారన్న విషయాన్ని తెలియజేశామన్నారు. మన ఇసుకను అక్రమంగా ఇతర రాష్ట్రాలకు తరలించి సొమ్ము చేసుకోవడంపై ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. వీటన్నిటిపై కలెక్టర్ సమగ్ర విచారణ జరిపి.. చర్యలు తీసుకుంటారన్న నమ్మకం తమకు ఉందన్నారు. రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ చేస్తున్న అక్రమాలపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున ఉద్యమిస్తుందన్నారు. ప్రభుత్వం ఎన్ని అక్రమ కేసులు బనాయించినా.. సామాన్యుడి పక్షాన వైసీపీ నిలబడుతుందని తెలిపారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాకాణికి ఉచ్చు బిగిస్తున్న పోలీసులు


(మొదటి పేజీ తరువాయి)

ఆయన జాడ మాత్రం దొరకడం లేదు. ఈ క్రమంలోనే ఈ కేసులో మరో 11 మందికి ఈ నెల 12 నుంచి పోలీసులు నోటీసులు అందించారు. వారిని 13 నుంచి 18వ తేదీలోపు విచారణకు హాజరు కావాలని ఆదేశించారు. అయితే ఇప్పటికే పలువురు విచారణకు హాజరు కాకపోవడం, పలుమార్లు నోటీసులు ఇస్తున్నా పట్టించుకోకపోవడంతో వారిపై చట్టపరంగా ముందుకు వెళ్లేందుకు పోలీసులు అడుగులు వేస్తున్నారు.

## పేదల పాలిట వర ప్రసాదిని 'అన్నా' క్యాంటీన్

(మొదటి పేజీ తరువాయి)

టీడీపీ అధికారంలోకి రాగానే 2014 సంవత్సరంలో అన్నా క్యాంటీన్‌ను ఏర్పాటు చేశారన్నారు. తర్వాత అధికారంలోకి వచ్చిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల ఆకలిని తీర్చే అన్నా క్యాంటీన్‌లను నిర్వీర్యం చేసిందన్నారు. తిరిగి అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం ప్రభుత్వం నియోజకవర్గంలో మొట్టమొదటి అన్నా క్యాంటీన్లో వింజమూరులో ప్రారంభించడం శుభ పరిణామం తెలిపారు. రాజకీయాలలోకి రాక మునుపు తాను కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అన్న క్యాంటీన్‌ను ఏర్పాటు చేసి రెండు సంవత్సరాల పాటు నిర్విఘ్నంగా కొనసాగించామన్నారు. అనివార్య కారణాల వల్ల నిలిపి వేశామని, ఆ స్థానంలో ప్రభుత్వం ద్వారా అన్నా క్యాంటీన్‌ను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. దీని ద్వారా కార్మికులే కాకుండా అనేక పనులపై వింజమూరు వచ్చే ప్రజలకు సకాలంలో పనులు కాక ఉండేవారికి భోజన సమయంలో కడుపునిండా భోజనం చేయడానికి ఉపయోగపడుతుందన్నారు. అంతేకాకుండా అవసరమైన చోట అన్నా క్యాంటీన్లను ఏర్పాటు చేసే ప్రయత్నం చేస్తానన్నారు. ప్రస్తుతం ఈ భవన నిర్మాణం ఆగస్టు నెలలకు పూర్తి అవుతుందని గుత్తేదారు నాగార్జున కన్‌స్ట్రక్షన్ కంపెనీ వారు తెలిపారన్నారు. ఆగస్టు నుండి ఈ క్యాంటీన్ నుండి భోజన సదుపాయం కలుగుతుందన్నారు. ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం సమయాలలో సుమారు 1000 మందికి సరఫరా చేయబడుతుందని, ఇది గొప్ప ప్రయత్నం అన్నారు. అదేవిధంగా ఇక్కడ ఉన్న ప్రభుత్వ కార్యాలయాన్నిటిని సౌకర్యవంతంగా ఉండే విధంగా చేస్తామన్నారు. ఇక్కడే తహసిల్దారు



డిజిటల్ లైబ్రరీ వ్యవసాయ శాఖకు సంబంధించి ఆర్‌బికే, హెల్త్ సెంటర్, వ్యవసాయ కార్యాలయం, ఉప ఖజానా కార్యాలయం.. ఇవన్నీ ఒకే చోట ఉన్నాయి కనుక అక్కడికి వెళ్లేందుకు సౌకర్యవంతంగా ఉండేలా సదుపాయాలను సమకూరుస్తామన్నారు. అలాగే మీడియాకు సంబంధించిన ప్రెస్‌క్లబ్ ఏర్పాటు కూడా ప్రయత్నం చేస్తానని తెలిపారు. కార్యాలయ సమీపంలో ఉన్న గిరిజనులు మాకు ఇల్లు కావాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, ఇంటి స్థలాలు మంజూరు చేయిస్తానని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచి సుజనా, తెలుగుదేశం మండల కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, గూడా నర్సారెడ్డి, జూపల్లి రాజారావు, చేబ్రోలు వసంతరావు, వనిపెంట వెంకటసుబ్బారెడ్డి, కదిరి వెంకట రంగారావు, బండారు సత్యనారాయణ, పాములపాటి మాల్యాద్రి, కొండపల్లి వెంకటేశ్వర నాయుడు, పులిచెర్ల వెంకట్ నారాయణరెడ్డి, దేగా మధుయాదవ్, గణపం సుదర్శన్ రెడ్డి, నూతలపాటి జయలక్ష్మి, ఎంపీటీసీ సభ్యురాలు ఏకశిరి భవాని, షేక్ బాదుల్లా, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, తహసిల్దార్ ఎస్‌ఎం హమీద్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓటరు నమోదు నిరంతర ప్రక్రియను సద్వినియోగం చేసుకోండి



(మొదటి పేజీ తరువాయి)

ప్రధాన ఎన్నికల అధికారి సూచనల మేరకు రాజకీయ పార్టీల ప్రతినిధులతో చర్చించి వివిధ అంశాలపై తగిన చర్యలు తీసుకోవడానికి సమావేశం నిర్వహించినట్లు తెలియజేశారు. నూతన ఓటర్ల నమోదు కోసం నియోజకవర్గ పరిధిలోని డిగ్రీ స్థాయి కళాశాలల్లో ఓటరుగా అర్హులైన విద్యార్థులందరికీ అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఎస్ఎస్ఆర్ 2025కి సంబంధించి పార్టీల ప్రతినిధులు లేవనెత్తిన క్లెయిమ్‌లు, అభ్యంతరాలపై పరిష్కారం అందించామని తెలిపారు. పోలింగ్ స్టేషన్లలో 800 నుండి 1200 మంది ఓటర్లు ఉండేలా, ప్రతి ఓటరు వారి నివాసానికి 2కి.మీ.లోపు ఉండేలా పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయబడతాయని ఈఆర్ఓ వివరించారు. ఓటరు జాబితాలో ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లు ఒకే క్రమంలో ఉండేలా చూడాలని, గత ఎన్నికలలో చట్టాల ఉల్లంఘనకు పాల్పడిన వారికి పార్టీల బూత్ ఇన్చార్జిలుగా లేదా ఇతర సిబ్బందిగా అవకాశం కల్పించకుండా చూడాలని రాజకీయ పార్టీల ప్రతినిధులు కోరారు. నియోజకవర్గంలో రాజకీయాల ద్వారా నియమించబడిన బీఎల్ఏలు తమ సంబంధిత బీఎల్ఓలకు అందుబాటులో ఉండాలని, సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు సంబంధిత పోలింగ్ స్టేషన్‌ల జాబితాలలో సహాయం అందించాలని సూచించారు. అలాగే నియోజకవర్గంలోని బీఎల్‌వోలందరికీ శిక్షణా సమావేశాలు నిర్వహించనున్నామని తెలిపారు. సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు, 117- నెల్లూరు నగర అసెంబ్లీ నియోజకవర్గ అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ షఫీ మాలిక్, నెల్లూరు అర్బన్ ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ ఆనంద్‌రావు, నెల్లూరు నగర పాలక సంస్థ ఎన్నికల విభాగం సూపరిండెండెంట్ పద్మావతి, చక్రపాణి పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**- కనీససౌకర్యాలు కల్పించాలి**

**- సమ్మెకాలంలో ఇచ్చిన హామీలు అమలుచేయాలి**

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** మున్సిపల్ కార్మికుల సమస్యలు సత్వరమే పరిష్కరించాలని, కనీససౌకర్యాలు కల్పించాలని, గత సమ్మె సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని సిఐటి నాయకులు, సిఐటియు అనుబంధ ఏపి మున్సిపల్ వర్కర్స్‌అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు కోరారు. సిఐటియు నాయకులు మాట్లాడుతూ.. పట్టణాల విస్తరణ దామాషాలో సిబ్బంది సంఖ్యను పెంచాలని, ఇంజనీరింగ్, పారిశుధ్య, ఎన్ఎంఆర్, కోవిడ్, బదిలీ తదితర సిబ్బంది, కార్మికులకు చట్టబద్ధమైన వారాంతపుసెలవులు, క్యాజువల్, జాతీయ సెలవులు పక్కాగా అమలు చేయాలని, పనిముట్లు, రక్షణ పరికరాలు, భద్రతా సౌకర్యాలు కల్పించాలని, వాహనాలకు మరమ్మత్తులు చేయించాలని, యూనిఫారం, చెప్పులు, సబ్బులు, నూనెలు, టవల్స్‌ను సకాలంలో ఇవ్వాలని వారు కోరారు. ఇపిఎఫ్, ఇఎస్ఐ అమలులో లోపాలను సరిచేసి నాలుగు ఖాతాలను ఒకే ఖాతాలోకి తేవాలని, మరణించిన కార్మికుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, ఆప్కాస్ ద్వారా రిటైర్మెంట్ అయిన కార్మికుల పిల్లలకు ఉపాధి కల్పించాలని, గతంలో 17 రోజుల సమ్మెకాలంలో జీతం, 1000 రూపాయల పండుగ కానుక చెల్లించాలని, అప్పట్లో ప్రభుత్వం అంగీకరించి మినిట్స్‌కాపీలో చేర్చిన రిటైర్‌మెంట్ బెనిఫిట్, ప్రమాద మృతులకు ఎక్స్‌గ్రేషియా 5 నుండి 7 లక్షలకు పెంచడం, దహన సంస్కారాలకు ఇచ్చే మొత్తాన్ని 20 వేల రూపాయలకు పెంచాలని, విజయవాడలో వరదల్లో విధులు నిర్వహించిన వారికి ఒక నెల బోనస్‌గా ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.

## అంకాల పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్ :** కార్వేటినగరం మేజర్ పంచాయతీ డైట్ సమీపంలో వెలసిన అంకాల పరమేశ్వరి ఆలయంలో ఉదయం ఆలయంలో అమ్మవారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద రాహుకాలం పూజలు, కుంకుమార్చన నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు, మహిళలు, అర్చకులు జగదీష్ పాల్గొన్నారు.

# బాలికలు రక్తహీనత పట్ల అవగాహన పెంపొందించుకోవాలి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** కౌమారబాలికలు రక్తహీనత, ఆరోగ్యం, రక్షణ, బాల్యవివాహాలు, స్వయం ఉపాధి తదితర అంశాలపట్ల తగిన అవగాహన కలిగి ఉంటే అత్యంత ప్రయోజనకర మని ఆత్మకూరు ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఎన్.నాగేశ్వరమ్మ పేర్కొన్నారు. శుక్రవారం ఆత్మకూరు మండలం బండారుపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో కిషోరవికాసం అవగాహనా సదస్సు నిర్వహించారు. ఐసిడిఎస్ సిడిపివో పి.సునీలత పర్యవేక్షణలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. కిశోరవికాసం కార్యక్రమం మే2వ తేదీ ప్రారంబించి జూన్ 10వ తేదీ వరకు నిర్వహించాల్సి ఉందని, గ్రామాల్లో ఈ కార్యక్రమం గురించి విస్తృతంగా ప్రచారం గావించి కిశోర బాలికలకు, వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని నాగేశ్వరమ్మ అంగన్‌వాడీ కార్యకర్తలను కోరారు. వేసవిశిక్షణా కార్యక్రమంగా ఈ కిశోర వికాసం కార్యక్రమంను ప్రభుత్వం రూపొందించిందన్నారు. కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రక్తహీనత, నివారణకుగాను తీసుకోవాల్సిన పౌష్టికాహారం, బాలికల విద్యావిధానం, బాలికల ఆరోగ్యం, రుతుస్రావంపై అవగాహన, హ్యూమన్‌ట్రాకింగ్‌పై జాగ్రత్తలు, న్యూట్రిషన్‌ఫుడ్, చట్టాలగురించి అవగాహన, బాల్యవివాహాలు, యోగ, బాలికలు స్వయంఉపాధి గురించి యోచించడం అనే అంశాలగురించి ఆమె కిషోర బాలికలకు అవగాహన కల్పించారు. రక్తాహీనతకు గురికాకుండా సంపూర్ణపోషకాహారం తీసుకోవాలని, తగిన అవగాహనతో ఆరోగ్యం, రక్షణ, బాల్యవివాహాలు పట్ల జాగ్రత్తగా ఉండగలరని పేర్కొన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు వెంకటసుబ్బమ్మ, భాగ్యమ్మ, ఏఎన్ఎం, ఆశాకార్యకర్త, కిషోరబాలుకలు పాల్గొన్నారు.

# కౌమారబాలికలకు అన్ని అంశాలపట్ల అవగాహన లక్ష్యం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** కౌమారదశ బాలికలకు అన్నిఅంశాలపట్ల అవగాహన కల్పించాలన్న లక్ష్యంగా కిఫోరవికాసం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆత్మకూరు ఐసిడిఎస్ సిడిపివో పి.సునీలత పేర్కొన్నారు. శుక్రవారం ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని నెల్లూరుపాళెం ఎస్‌సికాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఎన్.కేశవనారాయణమ్మ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు కిషోరవికాసం అవగాహనా సదస్సు నిర్వహించారు. కిషోరవికాసం కార్యక్రమంలో భాగంగా రక్తహీనత, తీసుకోవాల్సిన పౌష్టికాహారం తదితర అంశాలగురించి సునీలత అవగాహన కల్పించారు. కిశోరబాలికలు రక్తహీనతకు గురైతే అత్యంత ఇబ్బందికరంగా ఉంటుందని, అందుకుగాను తగిన పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. బాల్యవివాహాలు అత్యంత అనర్ధాలకు దారితీస్తుందని, బాల్యవివాహాలను అరికట్టాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆమె పేర్కొన్నారు. రక్తహీనతవలన కలిగెడి ఇబ్బందులు, లైంగిక వేధింపులను నిరోధించే అంశాలు తదితరాల గురించి సునీలత వివరించారు. ఈ అంశాలపట్ల బాలికలు తగిన అవగాహన పెంపొందించుకుంటే ఆరోగ్యవంతంగా, సురక్షితంగా ఉండగలరని ఆమె పేర్కొన్నారు. కౌమారదశ బాలికలు తాము ఆరోగ్యవంతంగా ఉండాలన్నా రక్తహీనతకు గురికాకుండా ఉండాలన్నా తగిన జాగ్రత్తలు పాటించాలని, అందుకే ఈప్రత్యేక కిషోరవికాసం కార్యక్రమం వారానికి రెండు రోజులవంతున జూన్ నెల వరకు నిర్వహిస్తామని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నారాయణమ్మ పేర్కొన్నారు. అందరూ తగిన అవగాహన పెంపొందించుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు వాణిశ్రీ, మస్తానమ్మ, వేణుకుమారి, లక్ష్మనారాయణమ్మ పలువురు కిశోరబాలికలు పాల్గొన్నారు.

## మహిమలూరులో డెంగ్యు అవగాహనా ర్యాలీ




**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం మహిమలూరులో శుక్రవారం జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా అవగాహనా ర్యాలీ, సదస్సు నిర్వహించారు. జిల్లా మలేరియా అధికారిణి డాక్టర్ ఇ.హుస్సేనమ్మ, మహిమలూరు పిహెచ్‌సి వైద్యాధికారులు డాక్టర్ పి.అనూష, డాక్టర్ అబ్దుల్‌రజాక్‌ల ఆదేశాలమేరకు ఈ కార్యక్రమం నిర్వహించారు. సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగ్యు, చికెన్‌గున్యా, ఫైలేరియా తదితర వ్యాధులు, లక్షణాలు, చికిత్సలు గురించి వారు ర్యాలీ అనంతరం ప్రజలకు అవగాహన కల్పించారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలు, దోమతెరల వాడకం, ఫ్రైడే-డ్రైడే గురించి వారు అవగాహన కల్పించారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత గురించి, దోమలనివారణకు తీసుకోవాల్సిన చర్యలు గురించి కూడా వివరించారు. ఈకార్యక్రమంలో పిహెచ్ఎన్ బి.శైలజ, సూపర్‌వైజర్ షేక్ సైదా, ఏఎన్ఎం డి.విజయకుమారి, హెల్త్‌అసిస్టెంట్లు పి.ఆనంద్, టీసీ నాగేంద్ర, ఆశాకార్యకర్తలు కె.భాగ్యమ్మ, ఎన్.మల్లీశ్వరి, ఎన్.సుజాత, వైద్య,ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 18న జేవీవీ మండల మహాసభ



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** ఈనెల 18న ఆదివారం జనవిజ్ఞాన వేదిక మండల మహాసభ మండల కేంద్రమైన యుటీఎఫ్ కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని జేవీవీ జిల్లా ఉపాధ్యక్షుడు కొక్కంటి పోలయ్య శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ మహాసభకు ముఖ్య అతిధులుగా జన విజ్ఞాన వేదిక వ్యవస్థాపక సభ్యులు డాక్టర్ జి.సుధాకర్ రెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కె.శ్రీనివాసులు, జిల్లా ప్రధాన కార్యదర్శి డి.చక్రపాణి హాజరవుతారన్నారు. ఈ మహాసభలో ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన సదస్సును నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా మండల నూతన కమిటీని కూడా ఎన్నుకోనున్నట్లు తెలిపారు. కావున మండలంలోని జనవిజ్ఞాన వేదిక సభ్యులు ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని మహాసభను విజయవంతం చేయాలని కోరారు.

# అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

## ఈనెల20న సార్వత్రికసమ్మె నోటీసు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** కార్మికకోడ్‌లను రద్దుచేయాలని, అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ఐసిడిఎస్‌కు బడ్జెట్ పెంచాలని తదితర డిమాండ్లతో ఈనెల దేశవ్యాప్తంగా 20వతేదీన సమ్మెచేసేలా, అందులో అంగన్‌వాడీలు కూడా పాల్గొనేలా నిర్ణయించారు. సిఐటియు అనుబంధ అంగన్‌వాడీ వర్కర్స్‌అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సమ్మెచేస్తామని యూనియన్ జిల్లా కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు సుజాతమ్మ, రెహనా బేగమ్‌లు జిల్లా ఐసిడిఎస్ ప్రాజెక్ట్‌డైరెక్టర్‌కు సమ్మెనోటీసు ఇవ్వగా ఆత్మకూరు ప్రాజెక్టు స్థాయిలో యూనియన్ ప్రధానకార్యదర్శి పి.రాధ ఆధ్వర్యంలో సిడిపివోకు సమ్మె నోటీసు అందజేశారు. సిఐటియు ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహించనున్న ఈ సార్వత్రిక సమ్మెలో అంగన్‌వాడీలు, విఆర్వోలు, వివిద సంస్థల్లో పనిచేసే కార్మికులు తదితరులు పాల్గొననున్నారు. బిజెపి ప్రభుత్వం 3వదపా అధికారంలోకి వచ్చినతరువాత తమ బలం గణనీయంగా తగ్గినా ప్రవేటీకరణ విధానాలను వేగంగా అమలుచేస్తుందని, కార్మికవర్గానికి ఇబ్బందికల్గించేలా 29 కార్మికచట్టాలను రద్దుచేసి 4లేబర్‌కోడ్‌లను అమలులోకి తెచ్చారని, ఈకోడ్‌లను రద్దుచేయాలని, అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ఐసిడిఎస్‌కు బడ్జెట్‌లో నిధులు పెంచాలని తదితర డిమాండ్లతో ఈ సమ్మెకు నిర్ణయించుకున్నామని వారు పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా నిర్వహించతలపెట్టిన సార్వత్రిక సమ్మెలో అంగన్‌వాడీలందరూ పాల్గొంటారని వారు పేర్కొన్నారు. కార్మికవర్గం నేడు అనుభవిస్తున్న చట్టాలు బ్రిటిష్ కాలంనాటి విధానాలుకాగా అనేక పోరాటాలద్వారా సాధించుకున్నవని వారు తెలిపారు. వేతనకోడ్‌లో జాతీయకనీసవేతనం రోజుకు 178రూపాయలుగా నిర్ణయించారని, పెరుగుతున్న ధరలకనుగుణంగా వేతనాలు పెంచకుండా శ్రమదోపిడీ జరుగుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలవలన అసమానతలు పెరిగిపోయాయని, 50శాతం ప్రజలు కేవలం 3శాతం ధనవంతులుగా ఉండగా 70శాతం వారివద్ద ఉందన్నారు. పేదరికం, పోషకాహారలోపం, నిరుద్యోగం, ఉపాధిలేమి, మహిళలపై హింస విపరీతంగా పెరిగాయన్నారు. ఐసిడిఎస్ ఏర్పడి 50సంవత్సరాలుపూర్తయినా నేటికీ ప్రభుత్వ ఉద్యోగులుగా కానీ, కనీసం కార్మికులుగా కూడా గుర్తించలేదన్నారు. తమ పోరాటాల ఫలితంగా 2022లో సుప్రీమ్‌కోర్టు అంగన్వాడీలకు గ్రాట్యుటి అమలుచేయాలని ఇచ్చిన తీర్పు అమలుకాలేదన్నారు. మన రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అంగన్వాడీలను నిర్లక్ష్యం చేస్తున్న ఈతరుణంలో నిత్యావసరసరుకుల ధరలు, కరెంట్‌చార్జీలు, గ్యాస్‌ధరలు పెరిగాయని, పనిభారం కూడా పెరిగిందని, 2019 నుండి అంగన్‌వాడీలకు వేతనాలు పెంచలేదని, 42రోజుల చారిత్రాత్మక సమ్మె సందర్భంగా 2024లో అంగన్‌వాడీల వేతనాలు పెంచుతామని మినిట్స్ ఇచ్చినా ప్రభుత్వం అమలుచేయలేదని వారు తెలిపారు. అన్నియాప్‌లు కలిపి ఒకే యాప్ చేస్తామని, కొత్తగా తెచ్చిన బాలసంజీవని యాప్‌ల వలన అంగన్‌వాడీలు మానసికంగా ఒత్తిడికి గురవుతున్నారని, ఈనేపధ్యంలో కార్మికవ్యతిరేక కోడ్‌లకు వ్యతిరేకంగా పలుసమస్యలు పరిష్కారం కోసం ఈనెల20న సార్వత్రికసమ్మెలో తాముకూడా పాల్గొంటున్నామని, అంగన్‌వాడీలందరూ పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని నాయకులు కోరారు. కార్మిక కోడ్‌లను రద్దుచేయాలని, ఐసిడిఎస్‌కు బడ్జెట్ పెంచాలని, అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, గ్రాట్యుటి అమలు చేయాలని, కనీసవేతనం 26వేల రూపాయలు చెల్లించాలని, పెన్షన్, పిఎఫ్, ఇఎస్ఐ అమలు చేయాలని, రైల్వే, విద్యుత్, స్టీల్, బ్యాంక్, ఇన్సూరెన్స్ తదితర రంగాల్లో ప్రవేటీకరణ విధానాలు ఆపాలని, సమానపనికి సమానవేతనం ఇవ్వాలని, ఫిక్స్డ టర్మ్ ఎంప్లాయ్‌మెంట్, అగ్నిపథ్ స్కీమ్‌లను రద్దుచేయాలని, గ్రామీణ ఉపాధిహామీపథకంకు బడ్జెట్‌పెంచి 200రోజుల పనిదినాలు కల్పించాలని, ఈస్కీమ్‌ను పట్టణాలకు వర్తింపజేయాలని, అంగన్‌వాడీ మినీవర్కర్లను మెయిన్‌గా గుర్తించాలని, అంగన్‌వాడీలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలుచేయాలని, యాప్‌ల పనిభారం తగ్గించాలని, సార్వత్రిక సర్వేలో ప్రభుత్వ ఉద్యోగి అనే పదం తొలగించాలని వారు పేర్కొంటూ ఈ డిమాండ్ల సాధనకోసం 20వతేదీన నిర్వహించతలపెట్టిన సమ్మెకు అందరూ మద్దతిచ్చి విజయవంతం చేయాలని వారు కోరారు.

# ఆపరేషన్ సింధూర్ విజయోత్సవ తిరంగా ర్యాలీ





**వింజమూరు, మేజర్‌న్యూస్ :** పాకిస్తాన్ ఉగ్ర దాడులను తిప్పికొట్టేందుకు భారత్ ప్రభుత్వం అమలుపరిచిన ఆపరేషన్ సింధూర్ కార్యక్రమం విజయవంతం కావడంతో, ఉదయగిరి నియోజక వర్గంలోని అన్ని వర్గాల ప్రజలు, నాయకులు, అధికారులు, మహిళలు పాల్గొని, వింజమూరు బంగ్లా సెంటర్ నుండి పాత బస్టాండ్ వరకు 100 మీటర్ల తీవర్ణ పతాక జెండాని పట్టుకొని, భారత్ మాతాకీ జై అంటూ నినాదాలతో హెూరెత్తించారు. ఉదయగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పాల్గొని అసువులు బాసిన వీర జవానులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. దేశ ప్రధాని నరేంద్రమోడీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ సింధూర్, పాకిస్తాన్ ఉగ్రవాదులకు ఒక చెంపపెట్టుగా నిలిచిందని కొనియాడారు. భారతదేశం యొక్క సైనిక శక్తి నీ రుచి చూపించమన్నారు కేవలం కాటాకు చప్పుళ్లతో బెదిరించాలని ఆలోచనలతో ఉన్న పాకిస్తాన్‌కు ఇది ఒక పెద్ద గుణపాఠంగా ఉందన్నారు. ప్రధాని మోడీ తన దూర దృష్టికి నిదర్శనంగా తీసుకున్న. ఈ ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావడంతో నియోజకవర్గంలో ఇంతటి గొప్ప కార్యాన్ని నిర్వహించడం శుభ పరిణామం అన్నారు. ఎప్పటికీ కూడా పాకిస్తాన్ భారతదేశం వైపు కన్నెత్తి చూడడానికి కూడా భయపడే విధంగా ఆపరేషన్ సింధూర్ తగిన జవాబు ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో 8 మండలాల అన్ని వర్గాల ప్రజలు ఎంతో సంతోషంతో పాల్గొన్నారు.

# నూర్‌బాషా విద్యార్థులకు ప్రతిభా ప్రోత్సాహక బహుమతులు

**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** నూర్ భాషా విద్యార్థినీ విద్యార్థులకు ప్రతిభా ప్రోత్సాహక బహుమతులుఅందజేయనున్నట్లు నూర్ భాషా జిల్లా అధ్యక్షులు షేక్ సలీమ్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం అనుమసముద్రం పేట (దూదేకుల) మండల అధ్యక్షులు షేక్ ఖాజామియాతో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 2024-25వ విద్యా సంవత్సరంలో పదవ తరగతి, ఇంటర్మీడియట్‌లో ప్రతిభ కనబరిచిన నూరుభాషా విద్యార్థిని, విద్యార్థులకు రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు యాదవ్ సహకారంతో బిఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ తరపున ప్రోత్సాహక బహుమతుల కార్యక్రమం నిర్వహించ బడునని తెలియచేశారు అనుమసముద్రం పేట మండలం పరిధిలో పదవతరగతిలో 500 మార్కులు, ఇంటర్మీడియట్‌లో 900 మార్కులు పైబడిన నూరుభాషా విద్యార్థిని విద్యార్థులు వారి మార్కుల లిస్ట్, కుల ధ్రువీకరణసర్టిఫికెట్, ఆధార్ కార్డ్ వివరాలను అనుమసముద్రంపేట మండలంకు సంబంధించి మండల అధ్యక్షులు షేక్ ఖాజామియాకి (91821 06349)నంబర్‌కు మే నెల 30వ తేదీ లోపు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా బీద మస్తాన్ రావు, ప్రజా ప్రతినిధులు, రాష్ట్ర నాయకులు, ప్రభుత్వ అధికారులు హాజరవుతారని తెలియజేశారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు షేక్ సలీమ్, మండల అధ్యక్షుడు షేక్ ఖాజామియా పాల్గొన్నారు.



# దేశవ్యాప్త సమ్మెలో పాల్గొనాలని పిలుపు : టీవీ వి.ప్రసాద్



**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** ఇందుకూరుపేట మండలం సిఐటీయు కార్యాలయంలో శుక్రవారం సీఐటీయు జిల్లా అధ్యక్షులు టీవీ వి.ప్రసాద్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రసాద్ మాట్లాడుతూ.. లేబర్ కోడ్స్ రద్దు కార్మిక సమస్య పరిష్కారం కోసం దేశవ్యాప్తంగా సమ్మెలో పాల్గొనాలని, భారత దేశంలో పెట్టుబడిదారులు ప్రయోజనాల కోసం మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ తెచ్చింది. కనీసం 26 వేలు ఇవ్వాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, జూలై 9న జరగబోయే నిరసన కార్యక్రమానికి కార్మిక సంఘాలు ఉద్యోగ సంఘాలు తరపున పిలుపునిచ్చారు. లేబర్ కోడ్స్ వల్ల పని ప్రదేశంలో కార్మికులకు రక్షణ, ఆరోగ్య భద్రత, పని గంటలు, వారాంతపు సెలవులు తదితర హక్కులను కోల్పోతారు. లేబర్ కోడ్స్ అమల్లోకి వస్తే ఈపీఎఫ్ 12 నుండి 10 శాతానికి తగ్గుతుంది. అన్ని దేశ ప్రయోజనాలకి వ్యతిరేకంగా మోడీ ప్రభుత్వం విద్యుత్ రవాణా,బ్యాంకులు తదితర ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుకరిస్తుందని, ప్రభుత్వ సంస్థలు ప్రైవేట్ కార్పొరేట్ సంస్థల చేతుల్లోకి పోతే. ఆర్థిక అసమానతలు మరింత పెరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు ఉపాధ్యక్షులు కోటేశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నెల్లూరు జిల్లా అధ్యక్షులు షాన్వాజ, సిఐటియు కార్యకర్తలు, అన్ని సంఘాల కార్మికులు పాల్గొన్నారు.

## నేడు బీట్ ద హీట్ కార్యక్రమం

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ప్రతినెల మూడవ శనివారం జరిగే స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయగిరిలో బీట్ ద హీట్ కార్యక్రమం జరుగుతుందని డిప్యూటీ ఎంపీడీవో కరిముల్లా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వేషంని దృష్టిలో ఉంచుకొని సర్పంచ్లు ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సహకారంతో జరిగే అవగాహన కార్యక్రమాల్లో ఉద్యోగులు సచివాల సిబ్బంది ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## పద్మశాలి విద్యార్థుల ప్రతిభా పురస్కారాలు



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** పదో తరగతి పద్మశాలి విద్యార్థుల ప్రతిభ పురస్కారాల కార్యక్రమం పద్మశాలి ప్రముఖులైన వీఆర్ కన్స్ట్రక్షన్ అధినేత చేపూరి శ్రీనివాస్‌ని, డాక్టర్ వీవీ మహేష్‌ని, డాక్టర్ చేబ్రోలు తులసీరామ్‌ని, డాక్టర్ మార్కాపురం కిషోర్‌ని, డాక్టర్ మల్లూరు ఝాన్సీ రాణిని కలిసి కార్యక్రమం గురించి చర్చించారు. అందరం కలిసి కార్యక్రమాన్ని జయప్రదం చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి విద్యార్థుల ప్రతిభా పురస్కారాల కార్యక్రమం కన్వీనర్ బుధవరపు బాలాజీ, కో కన్వీనర్లు రామనాథం రాజశేఖర్, సోమగోపాల్, చింతలపూడి పెంచలయ్య, జానపాటి రామసుబ్బయ్య, గుత్తికొండ వెంకయ్య, నందం పెంచలయ్య లు పాల్గొన్నారు.

## డెంగ్యూ నివారణపై అవగాహన ర్యాలీ



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని గండిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవాన్ని సందర్భంగా శుక్రవారం పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ వైద్యశాల నుండి బయలుదేరి పంచాయతీ బస్టాండ్ వరకు నిర్వహించారు. ర్యాలీలో డెంగ్యూ ఓడించండి పరిశీలించండి శుభ్రం చేయండి మూతలు పెట్టండి అనే నినాదాలు చేశారు. అనంతరం మండల వైద్యాధికారిని ఎం.శివకల్పన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఫ్రైడే ఫ్రైడే ను పాటించాలన్నారు. దోమలు కుట్టకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రాత్రివేళ దోమలు కొట్టకుండా దోమతెరలు తప్పనిసరిగా వాడాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో సిహెచ్ఓ శివకుమార్ ఆరోగ్య బోధకులు వెంకటప్పయ్య మలేరియా సభ్యులు అధికారి నౌషద్ బాబు పర్యవేక్షకులు వెంకటేశ్వర్లు చెన్నయ్య అంకమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలోని స్త్రీ శక్తి భవనంలో శనివారం 11 గంటలకు ఎస్సీ కార్పొరేషన్ రుణాలు మంజూరుకు సంబంధించి లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు జరుగుతాయని ఎంపీడీవో అప్పాజీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్వ్యూలకు హాజరయ్యే అభ్యర్థులు దరఖాస్తు ఫామ్ ఆధార్ రేషన్‌కార్డు కుల దృవీకరణ తదితర దృ పత్రాలను తీసుకురావాలన్నారు.

## పౌష్టికాహారంతో రక్తహీనత దూరం



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** కిశోర బాలికలు పౌష్టికాహారం తప్పనిసరిగా తీసుకోవడం ద్వారా రక్తహీనతను దూరం చేసుకోవచ్చని సిడిపిఓ వి.సునీత పేర్కొన్నారు. ఆమె శుక్రవారం స్థానిక ప్రగతి జూనియర్ కళాశాలలో కిశోర బాలికలకు కిశోర వికాసం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. శరీరంలో అలసట బలహీనత తదితరు లక్షణాలు రక్తహీనతను సూచిస్తాయన్నారు. కిషోర్ బాలికలు ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు శారీరకంగా వచ్చే మార్పులకు అనుగుణంగా నడుచుకోవాలన్నారు. తల్లిదండ్రులు బాలికలకు వివాహ వయసు వచ్చిన వెంటనే వివాహం చేయాలన్నారు. బాల్యవాలను చేయవద్దని వాటిని ప్రోత్సహించకూడదన్నారు. బాల్య వివాహాల వల్ల అనేక అనర్థాలు కలుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు షాను, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మతిస్థిమితం లేని వ్యక్తిని ఆదరించిన సింహాద్రి భవాని



**బోగోలు, మేజర్‌న్యూస్ :** మతిస్థిమితం లేక బిట్రగుంట రైల్వే స్టేషన్‌లో ప్లాట్ ఫారమ్‌పై నడవలేని స్థితిలో ఉన్న పెద్దాయనను స్థానికుల సహాయంతో నెల్లూరు జిల్లా బోగోలు మండలం భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణ కేంద్రం డైరక్టర్ సింహాద్రి భవానిలు ఆదరించి హక్కున చేర్చుకొని తన వివరాలను తెలుసుకొనే ప్రయత్నం చేస్తున్నారు. ఈ సందర్భంగా సింహాద్రి రావు మాట్లాడుతూ.. పెద్దాయన తన పేరు షేక్ ఇమామ్ సాహెబ్ బార్య పేరు అబ్జల్ బీ వరంగల్ జిల్లా నెక్కొండ మండలం అప్పలరావు పేట గ్రామం అని చెబుతున్నాడని తన వారుకి వివరాలు తెలియజేసి తన కుటుంబ సభ్యులను కలిపేందుకు ప్రతిఒక్కరు సహాయపడాలని తెలిపారు. ప్రస్తుతం పెద్దాయన ఆరోగ్యం కుదుటపడిందని సపర్యలు చేస్తున్నామని త్వరలో కుటుంబసభ్యులను కలుపుతామని తెలిపారు.

# 16 డివిజన్‌లో పారిశుద్ధ్య పనులను పరిశీలన

**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగర పాలక సంస్థ ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ చైతన్య పారిశుధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా శుక్రవారం స్థానిక 16వ డివిజనులో జరుగుతున్న పనులను వార్డు సచివాలయ శానిటేషన్ సెక్రటరీలతో కలిసి పర్యవేక్షించారు. ప్రతిరోజు చెత్త బండి వస్తుందా లేదా అని స్థానిక ప్రజలను అడిగి తెలుసుకు న్నారు. గృహ వ్యర్థాలను చెత్త బండికి మాత్రమే ఇవ్వాలని, బహిరంగ ప్రదేశాల్లో వేస్తే జరిమా నాలు విధిస్తామని హెచ్చరించారు. ఖాళీ స్థలాల్లో ప్రజలు చెత్తను వేయకుండా ఉండేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సెక్రటరీలకు సూచిం చారు. 16/1లో పది ఖాళీ స్థలాలకు గాను 9 ఖాళీ స్థలాల్లో జంగిల్ క్లియరెన్స్ చేయించగా, 16/2లో 5 ఖాళీ స్థలాల్లో జంగిల్ క్లియరెన్స్ యజమానులతో చేయించవలసిందిగా సెక్రటరీలను ఆదేశించారు. సైడ్ కాలువలలో



పూడికలు రెగ్యులర్‌గా చేయించకపోతే తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే దోమల వల్ల వచ్చే అనారోగ్య సమస్యల నివారణ కొరకు ఫాగింగ్, స్ప్రేయింగ్, ఆయిల్ బాల్స్ ప్రక్రియ సజావుగా వార్డులో చేస్తున్నారని గమనించి అలాగే కొనసాగించమని సూచించారు. విరిగిపోయిన చెట్టు కొమ్మలను, స్తంభాలకు వేలాడుతున్న కేబుల్ వైర్లను ఎప్పటికప్పుడు తొలగించవలసిందిగా ఆదేశించారు.

## గుడిపల్లి కాలువ, రక్షణ కవచం పరిశీలన



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయతీ 7వ వార్డులోని గుడిపల్లి కాలువ వద్ద ఇనుప రాడ్డులతో రక్షణ కవచం ఏర్పా టు చేశారు. ఈ సందర్భంగా నగర పంచాయతీ చైర్పర్సన్ మోర్ల సుప్రజ మురళి, కమిషనర్ బాలకృష్ణ, వైస్ చైర్మన్ నస్రీన్ కాలువను సంద ర్శించి రక్షణ కవచాన్ని పరిశీలించారు. కాలువకు రక్షణ లేకపోవడంతో ప్రమాద వశాత్తు కాలువలో పిల్లలు పడిపోతుండడంతో ఎమ్మెల్యే సహకారంతో రక్షణ కవచాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీంతో స్థానికులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్య క్షుడు గుత్తా శీనయ్య, కౌన్సిలర్ రహమత్, నాయకులు ఎంవి శేషయ్య, మహబూబ్ బాషా, సుభాహాని, మాజీ ఎంపీటీసీ పర్వీన్‌లు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి నాయకత్వంలో కలిసి పని చేద్దాం



- చైర్ పర్సన్‌ని కలిసిన గుత్తా శ్రీనివాసులు
- ఎమ్మెల్యే ప్రశాంతమ్మ స్ఫూర్తితో బుచ్చి అభివృద్ధికి పాటు పడదాం
- చైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి

**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ బుచ్చిరెడ్డిపాళెం అర్బన్ అధ్యక్షులుగా నియమితులైనగుత్తా శ్రీనివాసరావు మున్సిపల్ ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజమురళిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి పాళెం అర్బన్ అధ్యక్షులుగా నియమితులైన గుత్తా శ్రీనివాసరావుని మోర్ల సుప్రజ మురళి అభినందించారు. అనంతరం బుచ్చిరెడ్డిపాళెంలోని మోర్ల సుప్రజ మురళి నివాసంలో బుచ్చి పట్టణ రాజకీయ పరిస్థితుల పై ఇరువురు నేతలు చర్చించున్నారు. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి నాయకత్వంలో టీడీపీలోని కొత్త, పాత నాయకులను సమన్వయం చేసుకొని పని చేయాలని ఆమె సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలలోనికి తీసుకెళ్లాలని కోరారు. ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి సారథ్యంలో వర్గాలకు అతీతంగా ఐకమత్యంగా పని చేసి తెలుగుదేశం పార్టీని బలోపేతం చేసే దిశగా ముందుకెళ్లాలని వారు నిర్ణయించుకు న్నారు. ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళిని కలిసిన వారిలో బుచ్చి టీడీపీ అర్బన్ అధ్యక్షులు గుత్తా శ్రీనివాసరావుతో పాటు సిద్ధార్థ కళాశాల కరస్పాండెంట్ కృష్ణారెడ్డి కూడా వున్నారు.

## నెల్లూరులో మే 19న యోగా మహోత్సవం



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** ప్రజల ఆరోగ్య అభివృద్ధి, మానసిక శాంతి కోసం నెల్లూరులో యోగా మహోత్సవం నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. మే 19వ తేదీ ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో 'యోగ మహోత్సవం-2025' జరగనుంది. ఈ మహోత్సవాన్ని నయాగో ఎడ్యుకేషనల్ ట్రస్ట్, విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. నారాయణ విద్యాసంస్థలు కూడా కార్యక్రమానికి సహకారం అందిస్తున్నాయి. 'వంద రోజులు – వంద పట్టణాలు – వంద సంస్థలు' అనే నినాదంతో దేశవ్యాప్తంగా జరుగుతున్న యోగా ఉద్యమంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నారు. ప్రముఖ యోగా నిపుణులు పాల్గొననున్న ఈ మహోత్సవంలో, యోగాభ్యాసం ద్వారా కలిగే లాభాలను ప్రజలకు తెలియజేస్తారు. ఆరోగ్యంపై చైతన్యం కల్పించడంతోపాటు, యోగాను నిత్యజీవితంలో భాగంగా మార్చుకునేలా ప్రోత్సహించాలన్నదే దీని ముఖ్య ఉద్దేశం. ఈ మేరకు విలేకరుల సమావేశంలో నయాగో ట్రస్ట్ వ్యవస్థాపకులు యగ్నేశ్ సింగ్, డైరెక్టర్ డా. జేకే స్వప్న, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డా. ఉదయ శంకర్ అల్లం మాట్లాడారు. ఈ సమావేశంలో యోగా గురువులు వైవి ప్రసన్న కుమార్, కోటేశ్వర రెడ్డి, రవీంద్ర వెంకట సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో నెల్లూరు జిల్లా ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.

# కిషోర బాలికల సాధికారత.. మనందరి బాధ్యత

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆదేశాల మేరకు ఐసీడీఎస్ ప్రాజెక్ట్ నెల్లూరు వారి ఆధ్వర్యంలో కిషోర బాలి కల సాధికారత – మనందరి బాధ్యత కిషోరి బాలికల వికాసంలో భాగంగా శుక్రవారం ఐదవ సెషన్ రక్తహీనతతో బాధపడ కుండా తీసుకోవా ల్సిన జాగ్రత్తలు పేరుతో మహిళా పోలీసులు (కన్వీనర్స్) ఆధ్వర్యంలో సంయుక్తంగా షాహినా 28/3, సంధ్య28/1, కేశవులు నగర్ అంగన్వాడి కేంద్రం పరిధిలో నిర్వహించారు. 11 సంవత్స రాల నుండి 18 సంవత్సరాల వయసు గల బాలికలకు అవగాహన సదస్సు జరిగింది. కిషోర్ బాలికల ఆరోగ్యం గురించి అనీమియా బారిన పడకుండా తీసుకోవాల్సిన నివారణ చర్యలలో భాగంగా పౌష్టికాహార ఆవశ్యకత, ఐరన్ టాబ్లెట్స్ గురించి, వ్యాక్సినేషన్ గురించి, ఆర్గానిక్ సాని టరీ పాడ్స్ ఉపయోగాలు, గుడ్ టచ్ బ్యాడ్ టచ్,



చైల్డ్ హెల్ప్ లైన్, బాల్య వివాహాల నిషేధం, హ్యూ మన్ ట్రాఫి కింగ్ మొదలైన అంశాల గురించి బాలి కలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఐసీడీఎస్ నుండి ఎస్.స్వర్ణ పీడీ, ఐసీడీఎస్ నుండి సురేష్, సీడీపీఓ లక్ష్మీదేవి, సూపర్వైజర్, ఏఎస్ఐ శ్రీహరి, సతీష్ బాబు ఏఎస్ఐ, హారతి టీచర్, సచివాల యం అడ్మిన్ కోటి, ఏఎన్ఎం శ్రీలక్ష్మి, ఏఎన్ఎం సుధా అంగన్వాడీ టీచర్స్ కుమారి, నీరజ, రవ ణమ్మ, కిషోర్ బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఏపీఓ



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు బీసీ కాలనీ పరిధిలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను శుక్రవారం ఏపీవో సుభాషిని పరిశీలించారు. ఈ సందర్భంగా మీ కూలీలతో మాట్లాడుతూ.. వేసవి సమయంలో ఎండలు ఎక్కువగా ఉన్నందున ఉదయాన్నే త్వరగా పనులకు వచ్చి నిర్దేశించిన కొలతలు ప్రకారం పనులు చేసుకుని గిట్టుబాటు వేతనం వచ్చేలా చేయాలన్నారు. సమయానికి రాకుండా కొలతల ప్రకారం పనులు లేకుండా గిట్టుబాటు వేతనం రావాలంటే వీలుకాదన్నారు. అలాగే మస్టరు లోని హాజరును పరిశీలించారు. చెరువు పూడికతీత పనులు జరుగుతున్నదని ఈ పనులను కొలతల ప్రకారం చేయించాలని మెట్లుకు సూచించారు. ఈ పరిశీలనలో క్షేత్ర సహాయకులు శ్రీనివాసులు కూలీలు ఉన్నారు.

## పిల్లలకు వేసవిలో బైబిలు తరగతులు



**చేజర్ల, మేజర్‌న్యూస్ :** చేజర్ల మండలం గొల్లపల్లి గ్రామం పంచాయతీ తూర్పు ఎస్సీ కాలనీలో సిలోయం ప్రార్థన మందిరం లో ఆక్ట్స్ ఆఫ్ అపోస్టల్ మినిస్ట్రీస్ ఎన్.బాబు, ఇమ్మానుయేల్ లు ప్రార్థన పూర్వకంగా కలిసి నిర్వహిస్తున్న వేసవి లో బైబిల్ తరగతులు గురువారం నుండి మూడు రోజులపాటు మందిరంలో ఆటలు పాటలు కంఠస్థ వాక్యాలు బైబిల్ కథలు. పపెట్ షో, మ్యాజిక్ షో ద్వారా పిల్లలకి యేసు క్రీస్తు ప్రేమను చెప్పడానికి ప్రభువు సహాయం చేశాడు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు మన్నేపల్లి ప్రసాద్, నల్లిపోగు సుకుమార్, సంఘ పెద్దలు, సంఘ విశ్వాసులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# మిస్టరీ హత్య కేసును చాకచక్యంగా చేదించిన పోలీసులు



**నెల్లూరు క్రైమ్, మేజర్‌న్యూస్ :** గత వారం నెల్లూరు టౌన్ వేదయపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన హత్యను పోలీసులు చేదించి ముద్దాయి సరస్వతి వెంకటేశ్వర్లుల వయసు 57 ను పట్టుకుని శుక్రవారం మీడియా ముందు హాజరు పరిచారు. వివరాల్లోకి వెళితే మృతుడు గొల్లపల్లి చిన్నయ్య (చిన్న, ఇస్మాక్) వయసు 40, ప్రభుత్వ ఉద్యోగులకు లోన్లు ఇప్పిస్తూ, ఫైనాన్స్ వ్యాపారం చేస్తున్నట్లు ఈ క్రమంలో వెంకటరెడ్డి నగర్‌లో కలువాయికి చెందిన సత్తెనపల్లి ఓబుల రాజుకు చెందిన ఇంట్లో ఉంటూ అక్కడే ఆఫీస్ కూడా ఏర్పాటు చేసుకుని ప్రభుత్వ ఉద్యోగులను, టీచర్లను ఎంపిక చేసుకొని, వారికి బ్యాంకు నుండి లోన్లు ఇప్పించి దానిలో కమిషన్ తీసు కుంటూ ఉండేవారు, అదేవిధంగా ముద్దాయికి కూడా సుమారు 67 లక్షలు అప్పు ఇప్పించి, 10 లక్షలు తీసుకుని, దానితో వ్యాపారం చేద్దామని మోసపు మాటలు చెప్పి, వ్యంగ్యమైన సమాధానం చెబుతూ వస్తున్న మృతుడు. ముద్దాయిపై లోన్లవల్ల ఇతరుల నుండి 50 లక్షలు అప్పు తీసుకొని, వారికి చెల్లించలేక బాధపడగా, మృతుడికి ఈ విషయం ఎంత చెప్పినా వినకుండా, సమాధానం చెప్పకుండా ముద్దాయి ని ఆర్థికంగా నష్టపరిచి, డబ్బును తన భాగసామ్య ఫైనాన్స్ వ్యాపారానికి మరల్చినట్లు తెలుసుకుని, దీంతో మృతునిపై కక్షపెంచుకొని 05-05-2025 మధ్యాహ్నం నుండి మృతునితో ఇంట్లో నమ్మకంగా ఉండి, అర్ధరాత్రి దాటిన తర్వాత సోఫాలోనిదిస్తున్న మృతుని ముఖంపై డంబెల్‌తో దాడి చేసి, సోఫా దిండుతో ముఖంపై బలంగా నొక్కి ఊపిరి ఆడకుండా చేసి చంపి, సోఫాపై కారం చల్లి ఏమీ తెలియని వాడిలా మరుసటి రోజు ఉదయం చుట్టుపక్కల వారికి, మృతుని కుటుంబ సభ్యులకు తెలియపరచి కేసును తప్పుదోవ పట్టించుటకు ప్రయత్నం చేశాడు.

**చాకచక్యంగా కేసును చేదించిన పోలీసులు :** ఎటువంటి ఆధారాలు లేని పై కేసును సవాల్గా తీసుకొని జిల్లా ఎస్పీ జి.క్రిశాంత్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) సిహెచ్. సౌజన్య సూచనలతో నెల్లూరు నగర డీఎస్పీ పి.సింధు ప్రియా పర్యవేక్షణలో వేదయపాలెం పోలీస్ స్టేషన్ ఇన్‌చార్జ్ ఇన్స్పెక్టర్ ఎం.రోశయ్య, వారి సిబ్బంది కలిసి ప్రత్యేక బృందాలుగా ఏర్పాటు చేసి కేసును చాకచక్యంగా చేరించడం జరిగింది. ముద్దాయిని 16-05-2025 నెల్లూరు రూరల్ పదారుపల్లి వద్ద ముద్దాయి ఒక రూమ్ లో ఉన్నట్టు సమాచారం అందుకుని ముద్దాయిని తన రూము వద్ద పట్టుకొనగా, నేరం రుజువు కావడంతో ముద్దాయిని అరెస్ట్ చేశారు. కేసు దర్యాప్తులో విశేష ప్రతిభ కనబరిచి, కేసును త్వరిత గతిని చేదించిన దర్యాప్తు అధికారి వేదయపాలెం పోలీస్ స్టేషన్ ఇంచార్జ్ ఎం.రోశయ్య, వారి సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించి రివార్డులు అందజేశారు.

# వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి వసంతోత్సవం




**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండలం నల్లగొండ్ల గ్రామంలో ఉన్న నీలగిరి పర్వతంపై వెలసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం వసంతోత్సవ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఆలయ పాలక మండలి చైర్మన్ ఎల్చి కొండారెడ్డి ఆధ్వర్యంలో తిరుమల వేదపండితులు తనూజ్ విష్ణువర్ధనా చార్యులు ఆలయ ప్రధాన అర్చకులు పరాంకుశం సత్యనారాయణ ఆచార్యుల పర్యవేక్షణలో స్వామి వారి కార్యక్రమాలు జరిపించారు. ఉదయాన్నే గణపతి పూజ పుణ్యాహవచనం ఆలయ శుద్ధి విశ్వక్సేనారాధన తదితర కార్యక్రమాలు జరిపిం చారు. ఆకిలి వెంకటేశ్వరరావు లీలావతి ఆకిలి రవి ప్రసాద్ జ్యోతిర్లక్ష్మీ ఆకిలి రామబ్రహ్మం సుబ్బ మ్మ ఆకిలి మురళీ ప్రసాద్ విమల దంపతులుగా స్వామి వారి కార్యక్రమాలను జరిపించారు. ముందుగా స్వామివారికి అభిషేకములు ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిపించారు. అనంతరము దేవతలకు సంబంధించిన హోమాది కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్నం స్వామి వారి వసంతోత్సవ కార్యక్రమాల్లో భాగంగా ఉట్టి కార్యక్రమాన్ని జరిపించారు. యువత ఉట్టిని కొట్టేందుకు ఎంతో ఉత్సాహంతో భక్తిశ్రద్ధలతో పోటీలు పడ్డారు. ఈ సమయంలోనే వసంతం పగిలిపోయి ఒకరు చల్లుకున్నారు. ఈ కార్య క్రమం చూసేందుకు రంగుల హరివిల్లుల ఆకర్ష ణగా నిలిచింది. అనంతరం స్వామివారిని సర్వాం గ సుందరంగా అలంకరించి గ్రామోత్సవం జరిపించారు. రాత్రి 10గంటలకు బ్రహ్మోత్స వాల ధ్వజారోహణ సందర్భంగా ఎగురవేసిన గరుడ ధ్వజాన్ని అవరోహణ చేశారు. చివరిగా పూర్ణాహుతి కార్యక్రమాన్ని జరిపించారు. అదేవిధంగా శనివారం స్వామివారి ఏకాంత సేవ జరుగుతుందని ఆలయ పాలకమండలి చైర్మన్ తెలిపారు. కార్యక్రమంలో పాలకమండలి కమిటీ ఆలయ ఈవో బి.శాంతయ్య గ్రామ పెద్దలు భక్తులు తదితరులు ఉన్నారు.

## గేట్‌లో పవన్ సత్తా

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** ప్రతిష్టాత్మక గేట్-2025 పరీక్షల్లో శ్రీకాళహస్తికి చెందిన సీనియర్ పాత్రికేయులు చుక్కల సుబ్బారావు కుమారుడు చుక్కల పవన్ కుమార్ సత్తా చాటారు. దేశ వ్యాప్తంగా ఇంజనీరింగ్ విద్యార్థుల మధ్య తీవ్ర పోటీ ఉండే గేట్ పరీక్షల్లో చుక్కల పవన్ కుమార్ ఉత్తీర్ణత సాధించడం విశేషం. గేట్ లో పవన్ కుమార్ ఉత్తీర్ణత సాధించడం ద్వారా ఉన్నత విద్యనభ్యసించడానికి, నెలకు 10 వేలు చొప్పున జాతీయ ఉపకార వేతనం పొందేందుకు అర్హత సాధించారు. పవన్ కుమార్ మదనపల్లి మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ పూర్తి చేశారు.

## నిరుపేద కుటుంబానికి వైద్యం కోసం సహాయం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తి పట్టణం ప్రభుత్వ మహిళా కళాశాల పూర్వ విద్యార్థి వాళ్ల నాన్నకి ఆరోగ్యం సరిలేదని, బ్రెయిన్ స్ట్రోక్, పెరాలసిస్ స్టేజ్‌లో హాస్పిటల్‌లో ఉన్నారని తెలుపగా. శ్రీకాళహస్తి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ వినుత కోటకి నా స్నేహితులు ద్వారా కొంత కలెక్ట్ చేసి నిరుపేద మహిళలకు వైద్య ఖర్చులకు సహాయం చేయడం జరిగింది. జనసేన పార్టీ నుండి వినుత కోట 15000 రూపాయలు జనసేన పార్టీ నుంచి సహాయం అందించారు, స్నేహితులు ద్వారా వచ్చి అమౌంట్ 16,000 మొత్తం 31000 రూపాయలు ఆ కుటుంబానికి వినుత కోట ఆదేశాలు మేరకు స్వయంగా నెల్లూరు హాస్పిటల్ కి వెళ్లి అందించడం జరిగింది. ఆ కుటుంబ సభ్యులు వినుత కోటకి, నాయకులకు, వీర మహిళలకు, పేట చిరంజీవి స్నేహితులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

## బాపూజీ ఉద్యానవనంలో మొక్కలు నాటే కార్యక్రమం

**పలమనేరు, మేజర్‌న్యూస్ :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు స్వచ్ఛ -ఆంధ్ర స్వచ్ఛ- దివాస్‌లో భాగంగా ప్రతినెల 3వ శనివారం పారిశుధ్య నిర్వహణ కార్యక్రమం నిర్వహించవలెనని ఆదేశించి ఉన్నా రు. కావున పలమనేరు పురపాలక సంఘం నందు 17వ తేదీ మూడవ శనివారం ఉదయం 10 గంట లకు పలమనేరు శాసనసభ్యులు ఎన్ అమర్నాథ్ రెడ్డి వారి ఆధ్వర్యంలో బీట్ ది హీట్ పురస్కరించుకొని దండపల్లి రోడ్డు లోని శ్రీనాథ్ లేఅవుట్ నందు, పురపాలక సంఘంలోని బాపూజీ ఉద్యానవనం నందు మొక్కలు నాటే కార్యక్రమం జరుగునని మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

# ఆత్మకూరును జిల్లాకేంద్రంగా మార్చాలి

**మెట్టప్రాంత అభివృద్ధికి అవకాశమివ్వాలి**



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రెవిన్యూ డివిజన్‌గా ఉన్న ఆత్మకూరును జిల్లా కేంద్రంగా మార్చి మెట్ట ప్రాంత అభివృద్ధికి మరింత అవకాశం ఇవ్వాలని ఈ ప్రాంత వాసులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. పార్లమెంట్ నియోజకవర్గ కేంద్రం ప్రాతిపదికన అనే యోచనను ప్రభుత్వం గతంలో అమలుచేశారని, తాజాగా మరికొన్ని నూతనజిల్లాల ప్రతిపాదన ఉందంటూ ప్రచారంలో ఉందన్నారు. దాంతో అన్ని హంగులు, అవస రాలున్న ఆత్మకూరును కూడా జిల్లా కేంద్రంగా ఏర్పాటుచేయాలని, ఈప్రాంత ప్రజల చిరకాలవాంఛను తీర్చాలని సర్వత్రా కోరుతున్నారు. జిల్లా కేంద్ర ఏర్పాటుకు ఆత్మకూరును పరిశీలించాలని కోరుతున్నారు. నెల్లూరు-ముంబాయి రహదారిపై, కడప,నెల్లూరు జిల్లాల సరిహద్దుగా, పెన్నానదీపరివాహక ప్రాంతంగా, చెంతనే సోమశిల జలాశయం ఉంటూ ఉత్తర,దక్షిణ ఆంధ్రప్రదేశ్‌లను అనుసంధానం చేసే ప్రాంతంగా, తాగునీరు సమృద్ధిగా లభించే పరిస్థితి కలిగి, ఒక పరిశ్రమ ఏర్పడేలా పారిశ్రామిక పార్కును ప్రారంభించబడిన ఆత్మకూరు జిల్లాకేంద్రంగా చేసేందుకు ఎంతో అనుకూలంగా ఉంటుందని ఈప్రాంత ప్రజలు, మేధావులు, నాయకులు, వివిధ ప్రజాసంఘాల ప్రతినిధులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికే డిప్యూటీ కలెక్టర్ కార్యాలయం కలిగిన రెవిన్యూ డివిజన్‌గా, వివిధ శాఖల డివిజన్‌గా ఉన్న ఆత్మకూరును జిల్లా కేంద్రం చేయాలంటే ప్రభుత్వం ఎక్కువగా శ్రమించే పరిస్థితి ఉండబోదని, జిల్లా కార్యాలయాలకు అవసర మైన స్థలాలు అందుబాటులో ఉన్నాయని, ఆత్మకూరును జిల్లా చేస్తే మెట్టప్రాంతమైన ఆత్మకూరు, ఉదయగిరి ప్రాంతాల అభివృద్ధికి దోహద పడుతుందని కూడా పలువురు భావిస్తున్నారు. గతంలో ఇక్కడ ఎమ్మెల్యే గా, ఉమ్మడి రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రిగా వ్యవహరించిన ఆనం రామ నారాయణరెడ్డి అప్పట్లో ఆత్మకూరును మున్సిపాలిటీగా, రెవిన్యూ డివిజన్ గా చేయడంతోపాటు జిల్లా వైద్యశాలను మంజూరు చేయించారు. అనేక ప్రత్యేక విద్యాసంస్థలను మంజూరు చేయించారు. కార్యాలయాలు, విద్యా సంస్థలకు కోట్లాది రూపాయలతో భవనాలు కూడా మంజూరు చేయిం చారు. ఉత్తర, దక్షిణ ఆంధ్రను అనుసంధానం చేసేలా, తెలంగాణా నుండి చెన్నె, తిరుపతిలకు దూరం తగ్గించే లక్ష్యంగా దాదాపు 65కోట్ల రూపా యలతో పెన్నానదిపై వంతెన కూడా ఆనం కృషితో నిర్మితమైంది. నడికుడి-శ్రీకాళహస్థి రైలు మార్గం కూడా ఆత్మకూరు మీదుగా ఏర్పాటు కానుంది. పట్టణంలో రహదారులు విశాలంగా నిర్మితమై డివైడర్లు, సెంట్రల్ లైటింగ్‌తో ట్రాఫక్ సమస్య తలెత్తకుండేలా ఉంది. ఇప్పటికై డి ఎస్పి కార్యాలయం ఉంది. ఆర్అండ్‌బి, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యుఎస్, ట్రాన్స్‌కో డీఈఈ కార్యాలయాలు, తెలుగుగంగ స్పెషల్‌కలెక్టర్ కార్యాల యం, సబ్‌ట్రెజరీ, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలు, ఎక్సైజ్ సిఐ కార్యా లయం, ఐసిడిఎస్ సిడిపివో కార్యాలయం, ఇరిగేషన్, సోమశిల ప్రాజెక్టు ఇ.ఇ కార్యాలయాలు, వ్యవసాయశాఖ సహాయసంచాలకుల కార్యాలయం, ఉద్యానవనాధికారిణి కార్యాలయం, వెలుగు కార్యాలయం, ఉపాధిహామీ ఏపిడి కార్యాలయం, ఎంయివో కార్యాలయం, సహాయకార్మికశాఖాధికారి కార్యాలయం, ఆర్టీసీ డిపో, రెండు బస్టాండులు, వ్యవసాయమార్కెకమిటీ కార్యాలయం, తహశిల్దారు, ఎంపిడివో, ఎంఏవో, సిఐ కార్యాలయాలు, ఒక ఇంజనీరింగ్ కాలేజి, ఒక పాలిటెక్నిక్ కాలేజి, ఒక ఐటిఐ, 3డిగ్రీ కాలేజిలు, 5జూనియర్‌కాలేజిలు, 12 ఉన్నత పాఠశాలలు, ఒక బియిడి కాలేజి, ఒక టిటిసి కాలేజి, తదితరాలన్నీ ఇప్పటికే ఉన్నందున నూతన జిల్లా ఏర్పాటుకు ఎంతో సులభతరమవుతుందని, అనుకూల పరిస్థితులు ఉన్నందున ప్రభుత్వం అన్నింటా అనువుగా ఉన్న ఆత్మకూరును జిల్లా కేంద్రం చేసి ఈప్రాంత సమగ్రఅభివృద్ధికి దోహదపడేలా చూడాలని సర్వత్రా కోరుతున్నారు. ఈ డివిజన్‌పరిధిలో ఆత్మకూరు, అనంతసాగరం, ఏఎస్‌పేట, సంగం, మర్రిపాడు, కలువాయి, చేజర్ల, ఉదయగిరి, సీతారామపురం, వింజమూరు మండలాలున్నాయి. ఆత్మకూరుకు సమీపంలోనే ఉన్న కడపజిల్లా గోపవరం, బద్వేలు మండలాలను కూడా ఆత్మకూరులో చేర్చి జిల్లాగా ఏర్పరిస్తే వారికి కూడా సౌకర్యవంతంగా ఉంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. కాగా అప్పట్లో ఆత్మకూరును అనూహ్యంగా అభివృద్ధిచేసిన ఆనం రామనారాయణరెడ్డి ప్రస్తుతం ఆత్మకూరు శాసనసభ్యులుగా, రాష్ట్రదేవాదాయశాఖ మంత్రిగా ఉన్నారు. ఆయన ప్రత్యేకశ్రద్ధ తీసుకొని ఆత్మకూరును జిల్లాగా చేసేలా కృషి చేయాలని సర్వత్రా కోరుతున్నారు.

# వేలాదిమంది ప్రజలదాహార్తిని తీరుస్తున్న కంచి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలో, నెల్లూరు-ముంబాయి జాతీయ రహదారిపై నెల్లూరుపాళెం కూడలి వద్ద స్థానిక నిత్యాన్నదాత, అనేక సామాజికసేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న శ్రీ సాంబశివ చారిటబుల్‌ట్రస్ట్ చైర్మెన్ కంచి పరమేశ్వరరెడ్డి దాహార్తితో అల్లాడుతున్న ప్రజల దాహార్తిని తీరుస్తున్నారు. అనేక సామాజికసేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న, స్తానిక జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో రోజుకు దాదాపు 700 మందికి అన్నదానం అందిస్తూ నిత్యాన్నదాన కార్యక్రమం నిర్విఘ్నంగా కొనసాగిస్తున్న పరమేశ్వరరెడ్డి ప్రజల దాహార్తిని, ఇబ్బందిని గమనించి అత్యంత భారీ సేవా కార్యక్రమంగా త్రాగునీటి సరఫరా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఆత్మకూరు పట్టణంలో ఏర్పాటు చేసిన మున్సిపల్ బస్టాండువద్ద తాగునీటి సౌకర్యం కల్పించలేదు. దాంతో నిత్యం రాకపోకలు సాగించే ప్రయాణీకులు దాహార్తితో అల్లాడుతుండేవారు. నెల్లూరుపాళెం కూడలివద్ద నిత్యం నలుమూలలనుండి రాకపోకలు సాగించే ప్రయాణీకులు కూడా తాగునీటి సమస్యతో సతమతమవుతుండేవారు. ఈపరిస్థితిని నేరుగా గమనించిన కంచి పరమేశ్వరరెడ్డి మున్సిపల్‌బస్టాండు, నెల్లూరుపాళెం కూడలిలో త్రాగునీటి సరఫరా కేంద్రాలను ఏర్పాటు చేయడంతోపాటు బస్టాండువద్ద మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేశారు. మున్సిపల్ బస్టాండువద్ద రోజుకు 2వేల మంది త్రాగునీటిని, 500మంది సగటున మజ్జిగను పొందుతూ తమ



దాహార్తిని తీర్చుకుంటున్నారు. నెల్లూరుపాళెం వద్ద రోజుకు 1500 మంది తాగునీటిని పొందుతున్నారు. జిల్లా ప్రభుత్వవైద్యశాల వద్ద ఇటీవల కంచి చలివేంద్రను ఏర్పాటుచేసి తాత్కాలిక షెల్టరును, బెంచీలను కూడా ఏర్పాటు చేయడంతో ప్రజలకు, రోగులకు, వారి బంధువులకు ఎంతో సౌకర్యవంతంగా ఉంది. బాగా ఇబ్బందికరంగా ఉన్న మూడు ప్రధానకేంద్రాల్లో బృహత్తర తాగునీటి సరఫరా కార్యక్రమాన్ని ప్రారంభించి దాహార్తిని తీర్చుతున్న కంచి పరమేశ్వరరెడ్డి సేవానిరతిని సర్వత్రా కొనియాడుతున్నారు. అనేక ప్రజా సంఘాల వారు ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

# కందమూరు సచివాలయంలో ఆధార్ నమోదు కార్యక్రమం



## గిరిజనుల కోసం ప్రత్యేక ఆధార్ క్యాంపులు

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి వి. శైలేంద్ర కుమార్ సూచనల మేరకు నెల్లూరు రూరల్ మండలంలోని ఆధార్ నమోదు ప్రక్రియలో గిరిజనుల పాల్గొనదగిన శాతం పెంచేందుకు ప్రత్యేక ఆధార్ ఎన్రోల్మెంట్ క్యాంపులు నెల్లూరు రూరల్ మండలంలోని గిరిజనులు ఎక్కువగా ఉన్న గ్రామాల్లో నిర్వహించారు. ఇందులో భాగంగా 16.05.2025 తేది కందమూరు, ఉప్పుటూరు గ్రామాలకు సంబంధించి కందమూరు సచివాలయం లో ఆధార్ నమోదు క్యాంపు నిర్వహించడం జరిగింది. అదేవిధంగా 17.05.2025 తేది కొత్త వెల్లంటి, పాత వెల్లంటి, సజ్జాపురం, గొల్ల కందుకూరు గ్రామాలకు సంబంధించి వెల్లంటి సచివాలయంలో మరియు ఆమంచర్ల, దొంతాలి గ్రామాలకు సంబంధించి ఆమంచర్ల సచివాలయంలో నిర్వహించడం జరుగుతుంది. ఈ క్యాంపుల్లో ఆధార్ నమోదు చేయించుకోవాలనుకునే గిరిజనులు, పుట్టిన తేది ధృవీకరణ పత్రం, చిరునామా ధృవీకరణ పత్రం, ఆధార్‌కు అవసరమైన ఇతర పత్రాలతో హాజరుకావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రసాద్, ఐటిడి ఏపిఎంయూ ఏపిఐఓ మస్తాన్, డిజిటల్ అసిస్టెంట్ మణికంఠ, వెల్ఫేర్ అసిస్టెంట్ అశోక్, ఆధార్ ఆపరేటర్లు పెంచలయ్య, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారం తీసుకోండి.. రక్తహీనతను దూరం చేయండి

## ఐసీడీఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి

**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** కిషోర బాలికలు పౌష్టికాహారం తీసుకుని రక్తహీనతను దూరం చేయాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని జువ్వలగుంటపల్లి గుంపర్లపాడు అనుమసముద్రం ఏఎస్ పేట గ్రామాల్లోని అంగన్వాడి కేంద్రాల్లో కిషోరి వికాసం వేసవి శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా కిషోరబాలికలకు రక్తహీనత అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్లు విజయలక్ష్మి కస్తూరి మాట్లాడుతూ.. కిశోర బాలికలకు రక్తహీనత నివారణపై అవగాహన కల్పించారు. రక్తహీనత నివారణకు తీసుకోవాల్సిన ఆహారాన్ని వివరించారు. ఐరన్ ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలను తీసుకోవాలని సూచించారు. కిశోర బాలికలు ఆరోగ్య విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై



అవగాహన కల్పిస్తూ వచ్చే మార్పులకు అనుగుణంగా నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగనవాడి టీచర్లు విజయలక్ష్మి సావిత్రి సుశీలమ్మ ఇందిరా షకీరా శ్రావణి వజ్రమ్మ ఆయా సెంటర్ల పరిధిలోని కిషోర్ బాలికలు పాల్గొన్నారు.

# సీనియర్ న్యాయవాది అరుణ కుమారి ఆకస్మిక మృతి



**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరుజిల్లా మాజీ ఫ్యామిలీ కోర్ట్, పోక్సో కోర్ట్ అడిషనల్ పబ్లిక్ ప్రాసీక్యూటర్, సీనియర్ అడ్వకేట్ రామిశెట్టి అరుణకుమారి శుక్రవారం ఆకస్మికంగా మృతి చెందారు. వీరి వయస్సు 55 సంవత్సరాలు ఈమె దివంగత సీనియర్ న్యాయవాది సోడె నాగేశ్వరరావు సతీమణి అరుణ కుమారి మూడుసార్లు నెల్లూరు జిల్లా కోర్టుల్లో పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పనిచేసారు. నీతి నిజాయితీ లతో వృత్తిలో అంకిత భావంతో పనిచేసిన అరుణ కుమారిని అప్పటి జిల్లా ప్రధాన న్యాయ మూర్తులు జిల్లా ఎస్పీలు పలుసార్లు ఈ పోస్టుకు రికమెండ్ చేశారు. జిల్లా ఉత్తమ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా కూడా అధికారుల నుండి ప్రశంసలు పొందారు. న్యాయ మూర్తులతో న్యాయ వాదులతో ఎంతో గౌరవ భావంతో మెలిగే అరుణ కుమారి ఆకస్మిక మరణం న్యాయ వాదులను ఎంతో కలచివేసింది. అరుణ కుమారి మృతి చెందిన సమాచారం తెలుసుకున్న పలువురు సీనియర్ జూనియర్ న్యాయవాదులు మహిళా న్యాయవాదులు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు పోలీస్ అధికారులు పుర ప్రముఖులు మూలా పేట లోని వారి స్వగృహానికి వెళ్లి మృత దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అరుణ కుమారి అంత్య క్రియలు శనివారం ఉదయం జరుగుతాయని సన్నిహితులు పేర్కొన్నారు.

# మనమిత్ర స్టాండ్స్ సచివాలయాలకు పంపిణీ




**సైదాపురం, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మనమిత్ర స్టాండ్స సచివాలకు పంపిణీ చేస్తూ దేశంలోనే తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ప్రారంభించింది. అని మండల పరిషత్ అభివృద్ధి అధికారి పురుషోత్తం శివకుమార్ మనమిత్ర స్టాండ్స్‌ను సచివాలయాలకు పంపిణీ చేశారు. ఈ సేవలను పొందుటకు రాష్ట్ర ప్రభుత్వం అధికారిక వాట్సాప్ నెంబర్ 9552300009 మొబైల్ నెంబర్‌ను ఉపయోగించవచ్చని తెలిపారు.

# నజీర్‌ను దేశానికి రప్పించే చర్యలు తీసుకోవాలి


- బీజేపీ నేత మిడతల రమేష్ విజ్ఞప్తి

**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా కలువాయి మండలంకు చెందిన ఎస్.కె నజీర్‌ను మన దేశానికి రప్పించే చర్యలు తీసుకోవాలని ఎక్స్వేదికగా భారత రాష్ట్రపతికి పీఎంఓ కార్యాలయానికి ఎక్టర్నల్ ఎఫైర్స్ మినిస్టర్‌కు బిజెపి నేత మిడతల రమేష్ విజ్ఞప్తి చేశారు. ఉపాధి కోసం సౌదీ అరేబియాకు వెళ్లిన నజీరు తాను వేధింపులకు గురవుతున్నానని తల్లిదండ్రులకు సమాచారం అందించారు. అతను చేయలేని పనులు చెబుతూ చేయలేకపోతే చెట్టుకు కట్టేసి కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అతను తల్లిదండ్రులు మండల మేజిస్ట్రేట్ కు విజ్ఞప్తి చేశారు. సౌదీలో నరకం అనుభవిస్తున్న నజీర్ ను భారత్ రంపించాలని రమేష్. కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారు.

# మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- కనీససౌకర్యాలు కల్పించాలి
- మ్మెకాలంలో ఇచ్చిన హామీలు అమలుచేయాలి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** మున్సిపల్ కార్మికుల సమస్యలు సత్వరమే పరిష్కరించాలని, కనీససౌకర్యాలు కల్పించాలని, గత సమ్మె సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని సిఐటి నాయకులు, సిఐటియు అనుబంధ ఏపి మున్సిపల్ వర్కర్స్‌అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు కోరారు. సిఐటియు నాయకులు మాట్లాడుతూ పట్టణాల విస్తరణ దామాషాలో సిబ్బందిసంఖ్యను పెంచాలని, ఇంజనీరింగ్, పారిశుధ్య, ఎన్ఎంఆర్, కోవిడ్, బదిలీ తదితర సిబ్బంది, కార్మికులకు చట్టబద్ధమైన వారాంతపు సెలవులు, క్యాజువల్, జాతీయ సెలవులు పక్కాగా అమలు చేయాలని, పనిముట్లు, రక్షణపరికరాలు, భద్రతా సౌకర్యాలు కల్పించాలని, వాహనాలకు మరమ్మత్తులు చేయించాలని, యూనిఫారం, చెప్పులు, సబ్బులు, నూనెలు, టవల్స్‌ను సకాలంలో ఇవ్వాలని వారు కోరారు. ఇపిఎఫ్, ఇఎస్ఐ అములో లోపాలను సరిచేసి నాలుగు ఖాతాలను ఒకే ఖాతాలోకి తేవాలని, మరణించిన కార్మికుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, ఆప్కాస్ ద్వారా రిటైర్మెంట్ అయిన కార్మికుల పిల్లలకు ఉపాధి కల్పించాలని, గతంలో 17రోజుల సమ్మెకాలంలో జీతం, 1000రూపాయల పండుగ కానుక చెల్లించాలని, అప్పట్లో ప్రభుత్వం అంగీకరించి మినిట్స్‌కాపీలో చేర్చిన రిటైర్‌మెంట్ బెనిఫిట్, ప్రమాదమృతులకు ఎక్స్‌గ్రేషియా 5నుండి7లక్షలకు పెంచడం, దహన సంస్కారాలకు ఇచ్చే మొత్తాన్ని 20వేలరూపాయలకు పెంచాలని, విజయవాడలో వరదల్లో విధులు నిర్వహించిన వారికి ఒక నెల బోనస్‌గా ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.



# ఖాళీ స్థలాలకు నోటీసులు ఇచ్చి పన్నులు వసూలు చేయండి

## కమిషనర్ వైఓ నందన్



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో ఖాళీ స్థలాలను గుర్తించాలని, వాటి యజమానులకు నోటీసులను జారీ చేసి, పన్నులను వసూలు చేయాల్సిందిగా కమీషనర్ వైఓ నందన్ అధికారులను ఆదేశించారు. పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక 9వ డివిజన్ నజీర్ తోట, కుసుమ హరిజనవాడ, ఎఫ్‌సీఐ కాలనీ తదితర ప్రాంతాలలో కమిషనర్ శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలో జరుగుతున్న డ్రైన్ కాలువల పూడికతీత పనులను, సిల్ట్ ఎత్తివేత కార్యక్రమాలను కమిషనర్ పర్యవేక్షించారు. మేజర్, మెయిన్ డ్రైన్ కాలువల సిల్ట్ తొలగింపు కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున అన్ని డివిజన్లలో చేపడుతున్నామని, డ్రైను కాలువల్లో పూర్తిస్థాయిలో సిల్ట్ తొలగింపుతో మురుగునీటి ప్రవాహం సాఫీగా జరిగి దోమల ఎదుగుదలకు ఆస్కారం లేకుండా పోతుందని కమిషనర్ తెలిపారు. డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాలలోని భవనాలను కమిషనర్ కొలతలు వేయించి, అసెస్మెంట్, ఇంటి పన్ను డిమాండ్‌లను తనిఖీ చేశారు. తనిఖీలలో భవన నిర్మాణ కొలతలకు, ఇంటి పన్ను డిమాండ్‌కు మధ్య స్పష్టమైన వ్యత్యాసం ఉండటంతో సంబంధిత రెవెన్యూ ఇన్స్పెక్టర్, వార్డు సచివాలయ అడ్మిన్ కార్యదర్శులకు షోకాజు నోటీసులు జారీ చేయాలని కమిషనర్ ఆదేశించారు. నెల్లూరు నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగం నిర్దేశించిన మేరకే భవనాల నిర్మాణాలను చేపట్టాలని, అక్రమ నిర్మాణాలు, అనధికార కట్టడాలను ఎట్టి పరిస్థితుల్లోనూ తొలగించి వేస్తామని కమిషనర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం, పట్టణ ప్రణాళిక విభాగం, రెవెన్యూ విభాగం అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# చలవ పందిళ్లను ఏర్పాటు : కమిషనర్



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** కార్పొరేషన్ పరిధిలోని వివిధ రైల్వే లెవెల్ క్రాసింగ్‌ల వద్ద గేటు వేసి ఉన్న సమయంలో ఎదురుచూసే ప్రయాణికులకు ఎండ తీవ్రత నుంచి రక్షించేందుకుగాను నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్ ఆదేశాల మేరకు గ్రీన్ మ్యాట్ చలవ పందిళ్ళు ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. స్థానిక రంగనాయకులపేట, కొండాయపాలెం, బివి నగర్ రైల్వే లెవెల్ క్రాసింగ్‌ల వద్ద ఎండ తీవ్రతను తగ్గించే సామర్థ్యం గల షేడ్ నెట్ గ్రీన్ మ్యాట్ చలవ పందిళ్లను ప్రస్తుతం ఏర్పాటు చేశామని, ప్రధాన రోడ్డు మార్గాల్లోని కూడళ్లలో కూడా నీడ వసతిని త్వరితగతిన కల్పించనున్నామని కమిషనర్ వెల్లడించారు.

# శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి వెండి ఆభరణాలు బహుకరణ



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండలం నల్లగొండ గ్రామంలోని నీలగిరి పర్వతంపై వెలసి ఉన్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి శుక్రవారం సుమారు లక్షల 50వేల రూపాయల విలువైన వెండి ఆభరణాలను బహుకరించారు. స్వామి వారికి శంఖం, చక్రం వెండితో తయారు చేయించి ఆకిలి శాంతమని అల్లుడు వెంకట రంగారావు లక్ష్మీ మాధవి వెంకట శ్రీకర్‌లు అందజేశారు. ఆలయ ప్రధాన అర్చకులు పరాంకుశం సత్యనారాయణ చార్యులకు అందజేయగా ఆలయ పాలక మండలి చైర్మన్ ఎల్‌సి కొండారెడ్డి సతీమణి వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో వసంతోత్సవానికి ఉభయకర్తలుగా ఉన్న గ్రామ బ్రాహ్మణులు ఆకిలి రవిప్రసాద్ వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ.. ఆలయ అభివృద్ధికి ఈ గ్రామ బ్రాహ్మణోత్తవాలు చేస్తున్న అభివృద్ధిని ప్రశంసించారు. ప్రస్తుతం దేవాలయ ఆదాయం 15 లక్షల నుండి 30 లక్షల వరకు పెరిగేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. అన్ని కులాల వారిని దేవాలయంలో భాగస్వాములు చేసే ప్రయత్నం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. హిందూ మత పరిరక్షణకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

# వేదగిరి లక్ష్మి నరసింహున్ని దర్శించుకున్న రామానంద భారతి స్వామి



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** రూరల్ మండలం నరసింహకొండపై వేంచేసియున్న వేదగిరి లక్ష్మి నరసింహ స్వామి వారిని అమ్మవారిని రామానంద భారతిస్వామి వారు (సౌభాగ్య భువనేశ్వరి పీఠం, విశాఖ పట్నం) వారి శిష్య బృందం దర్శించుకున్నారు. ముందుగా ఆలయ అర్చకులు, అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికిన అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఆలయ చరిత్రను వివరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యనిర్వహణాధికారి వేమూరి గోపి వారిని శేష వస్త్రంతో సత్కరించి వారి ఆశీస్సులు అందుకున్నారు. ఈ కార్య క్రమంలో ఆలయ అర్చకులు, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

# ముమ్మరంగా బీట్ ద హీట్ కార్యక్రమాలు

- వేసవి నుంచి ఉపశమనం పొందేలా ప్రజలకు అవగాహన కల్పించాలి
- స్వర్ణ ఆంధ్ర.. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాల్లో అందరూ భాగస్వామ్యం కావాలి
- జిల్లా కలెక్టర్ ఆనంద్



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ మూడో శనివారం నిర్వహిస్తున్న బీట్ ద హీట్ కార్యక్రమంపై ప్రజలకు ముమ్మరంగా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం బీట్ ద హీట్ కార్యక్రమం నిర్వహణపై కలెక్టర్ ఆనంద్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెలా మూడో శనివారం ప్రత్యేక థీమ్‌తో నిర్వహించే కార్యక్రమంలో భాగంగా ఈ వారం బీట్ ద హీట్ థీమ్‌తో కార్యక్రమం నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చిందన్నారు. ఈ మేరకు అన్నిశాఖల అధికారులు వేసవిలో ప్రజలకు ఉపశమనం కల్పించే కార్యక్రమాలు నిర్వహించాలని, ఎండ వేడిమి నుంచి సురక్షితంగా ఉండేందుకు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. నగరంలోని కార్పొరేషన్, మున్సిపాలిటీల పరిధిలో ఖాళీగా వున్న స్థలాల్లో విరివిగా మొక్కలు నాటాలని, 6 నెలల పాటు సంరక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. రైల్వేగేట్ల వద్ద షేడ్స్ ఏర్పాటు చేస్తున్నట్లు, నగర కమిషనర్ నందన్ కలెక్టర్‌కు తెలిపారు. వేసవిని దృష్టిలో పెట్టుకుని భవనాలపైన రూఫ్ టాప్ గార్డెన్ ఏర్పాటు చేసుకునేలా మెప్మా గ్రూపు సభ్యులకు అవగాహన కల్పించాలని మెప్మా పిడికి సూచించారు. వృద్ధులు, పిల్లలు, బహిరంగ ప్రదేశాల్లో పనిచేసే కార్మికులకు వైద్యశిబిరాలు ఏర్పాటుచేయడం, ప్రథమ చికిత్స కేంద్రాలు, వడదెబ్బ బారినపడివారి కోసం హెల్త్‌క్యాంపులు నిర్వహించాలని డిఎంఅండ్ హెచ్‌వోకు సూచించారు. ప్రముఖ రద్దీ కూడళ్లలో నీడ సౌకర్యం కోసం షెడ్స్ ఏర్పాటుచేసుకోవాలని, బిల్డింగ్‌లపై చల్లదానికి కూల్ వైట్ పెయింటింగ్ చేసుకోవాలని, చలివేంద్రాల ఏర్పాటు చేయాలని, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో ఇంకుడు గుంటలు ఏర్పాటుచేయడం, మొక్కలు నాటడం వంటి ఉష్ణోగ్రతను తగ్గించే కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించేలా కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. అన్ని పంచాయతీలలో పక్షులు, పశువుల కోసం నీటితొట్టెలు, నీటి పాత్రల్లో నీళ్లు నింపి అందుబాటులో వుంచాలన్నారు. ఈ కార్యక్రమాల్లో ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంధసంస్థలు భాగస్వామ్యం కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

# అప్పర్ ప్రైమరీ స్కూల్‌లో.. ఉర్దూ టీచర్ పోస్టు కావాలి



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలో 29వ డివిజన్ పరిధిలోని మహాత్మా గాంధీ నగర్, సుభాష్ చంద్రబోస్ నగర్ లోనీ మున్సిపల్ ప్రైమరీ మరియు అప్పర్ ప్రైమరీ స్కూల్‌లలో ఉర్దూ భాష బోధించుటకు ఉర్దూ టీచర్ను ప్రస్థుత ప్రభుత్వం పాఠశాల పునః వ్యవస్థీకరణలో భాగంగా ఉర్దూ టీచర్ పోస్టులను తొలగిస్తూ చర్యలు తీసుకుంది. దీని వలన స్థానిక ముస్లిం మైనారిటీ పిల్లలు నష్ట పోతున్నారు. దాదాపు ఈ పాఠశాలలో 50శాతం మంది పిల్లలు ముస్లిం మైనారిటీ ఉండడం గమనార్హం. ఈ సమస్యను తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి ఈ సమస్యను పరిష్కరించి ముస్లిం మైనారిటీ పిల్లలకు న్యాయం చేస్తారని స్థానిక కార్పొరేటర్ షేక్ సత్తార్, స్టేట్ మైనార్టీ ఉపాధ్యక్షుడు సయ్యద్ హంజా హుస్సేని స్థానిక వైసీపీ నాయకులు షేక్ జాకీర్ హుస్సేన్ కలిసి వినతిపత్రం అందజేశారు.